వానకాలం సాగుకు
జీలుగ, జనుము విత్తనాలు సరఫరా

కామారెడ్డి, మే 29 : జిల్లాలో ఈ వానకాలంలో సాగుచేయడానికి 10,030 క్వింటాళ్ల జీలుగ, 2,362 క్వింటాళ్ల జనుము విత్తనాలను 80 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాల ద్వారా సరఫరా చేయడానికి ఏప్రిల్‌లో రిక్వైర్‌మెంట్ పెట్టామని జిల్లా వ్యవసాయాధికారిణి భాగ్యలక్ష్మి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మే మొదటి విడుతగా 5,200 క్వింటాళ్ల జీలుగా తెలంగాణ విత్తన అభివృద్ధి సంస్థ ద్వారా, 1,243 క్వింటాళ్ల పెద్ద జనుము విత్తనాలను నేషనల్ సీడ్ కార్పొరేషన్ ద్వారా వచ్చినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 3,682.70 క్వింటాళ్ల జీలుగ విత్తనాలు జిల్లాలో పొజిషన్ చేసినట్లు తెలిపారు. దీంట్లో 2,703 క్వింటాళ్లు 6,133 మంది రైతులకు 22,525 ఎకరాలకు సరిపడా జీలుగ విత్తనాలను పంపిణీ చేసినట్లు వెల్లడించారు. పెద్ద జనుము విత్తనాలు జిల్లాకు 1,243 క్వింటాళ్లకుగాను 632.80 క్వింటాళ్లు జిల్లాలో పొజిషన్ చేసినట్లు తెలిపారు. దీనిలో 416.40 క్వింటాళ్లు 904 మంది రైతులకు, 2,776 ఎకరాలకు సరిపడా పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. పైన తెలిపిన విధంగా ఇప్పటి వరకు 25,301 ఎకరాలకు సరిపడా పచ్చిరొట్ట విత్తనాలను 8,889 మంది రైతులకు అందజేశామని, అదనంగా పచ్చిరొట్ట విత్తనాల కోసం ఇండెంట్ పెట్టామని తెలిపారు.

రేపు మున్సిపల్ వైస్ చైర్మన్ ఎన్నిక

కామారెడ్డి, మే 29: కామారెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ ఎన్నిక ఈనెల 31న ఉదయం 11 గంటలకు మున్సిపల్ కార్యాలయంలో జరుగుతుందని కామారెడ్డి ఆర్డీవో రఘునాథరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ కౌన్సిలర్లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మున్సిపల్ వైస్ చైర్మన్ ఎన్నిక నిర్వహిస్తామని తెలిపారు. కౌన్సిలర్లు సకాలంలో హాజరు కావాలని సూచించారు.

మైలారం సొసైటీ ఎన్నికలు వాయిదా

నస్రుల్లాబాద్, మే 29 : నస్రుల్లాబాద్ మండలం మైలారం ప్రాథమిక సహకార సంఘం ఎన్నిక బుధవారం నిర్వహించాల్సి ఉండగా వాయిదా పడింది. సహకార సంఘం డైరెక్టర్ ఒక అభ్యర్థి కనిపించకుండా పోవడంతో కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో ఎన్నికలు వాయిదా వేశారు.

మహిళా సమాక్య క్యాంటీన్ సందర్శన

కామారెడ్డి, మే 29 : కామారెడ్డి కలెక్టరేట్‌లోని శ్రీలక్ష్మీనరసింహా జిల్లా మహిళా సమాక్య క్యాంటీన్‌ను ఫుడ్ సేఫ్టీ అధికారిణి సునీత బుధవారం సందర్శించారు. ఆహార పదార్థాలను పరిశీలించారు. టీ పౌడర్‌ను చూశారు. పదార్థాలను శుభ్రంగా ఉంచాలని సూచించారు. పరిశుభ్రత పాటించాలని చెప్పారు. సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని అన్నారు. ఈ తనిఖీలో జిల్లా సమాక్య అధ్యక్షురాలు రాజమణి, శోభ, లక్ష్మి, సులోచన, పుష్ప, లక్ష్మి, డీపీఎం సుధాకర్, ఏపీఎం రాజేందర్, ప్రతినిధులు సంతోష్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

12 వాహనాలు సీజ్

కామారెడ్డి, మే 29 : పట్టణంలో ఎక్కువ శబ్ద కాలుష్యాన్ని చేస్తున్న బుల్లెటు బండ్లపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 12 బుల్లెట్ బండ్లను సీజ్ చేసినట్లు పట్టణ సీఐ చంద్రశేఖర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలో ఎవరైనా ఎక్కువ శబ్ద కాలుష్యం చేసే సైలెన్సర్లను వాడితే వారిపై చర్యలు తీసుకొని ఆ వాహనాలను స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు. వాహనాల యజమానులు వాటిని తొలగించి నిబంధనల ప్రకారంగా ఉన్న సైలెన్సర్లను మాత్రమే వాడుకోవాలని తెలిపారు.

సిద్ధరామేశ్వర ఆలయంలో ఆడిటింగ్

భిక్కనూరు, మే 29 : మండల కేంద్రంలోని సిద్ధరామేశ్వరస్వామి ఆలయంలో దేవాదాయ శాఖ అధికారులు బుధవారం ఆడిటింగ్ నిర్వహించారు. 2023-24 సంవత్సరానికి సంబంధించిన అన్ని రికార్డులను ఆడిటర్ శేషుకుమార్ పరిశీలించారు. ఆలయానికి సంబంధించిన భూముల వివరాలు, ఆదాయం, జమా ఖర్చును ఆయన పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి శ్రీధర్, సిబ్బంది లక్ష్మణ్ ఉన్నారు.

విత్తనాల కొనుగోలులో జాగ్రత్తలు తీసుకోవాలి

రాజంపేటలో జీలుగ విత్తనాలు పంపిణీ చేస్తున్న జిల్లా వ్యవసాయాధికారిణి భాగ్యలక్ష్మి

జనగామలో రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏఈవో సాగర్

- పంట చేతికొచ్చేవరకూ రసీదు, విత్తనాల ప్యాకెట్ కవర్లను భద్రంగా ఉంచాలి
- జిల్లా వ్యవసాయాధికారిణి భాగ్యలక్ష్మి

రాజంపేట్, మే 29 : రైతులు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారిణి భాగ్యలక్ష్మి అన్నారు. రాజంపేటతోపాటు ఆర్గొండ, తలమడ్ల, కొండాపూర్ గ్రామాల్లోని రైతులకు విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వ్యవసాయాధికారిణి ఆధ్వర్యంలో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని సొసైటీలు, ఎరువులు, విత్తనాల దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె రైతులతో మాట్లాడుతూ.. వ్యవసాయాధికారులు, శాస్త్రవేత్తలు సూచించిన విత్తనాలను కొనుగోలు చేయాలన్నారు. క్రిమి సంహారక మందులు, ఎరువులు కొనుగోలు చేసే సమయంలో గడువు తేదీ, విత్తన రకం తదితర వివరాలు గమనించాలన్నారు. తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని సూచించారు. లూజుగా ఉన్న సంచుల్లోని విత్తనాలను రైతులు కొనుగోలు చేయొద్దని చెప్పారు. విత్తన ప్యాకెట్లు, రసీదును పంట కాలం పూర్తయ్యేంత వరకు భద్రంగా ఉంచుకోవాలని సూచించారు. వ్యవసాయ శాఖ ద్వారా అనుమతి పొందిన డీలర్ల దగ్గరమాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. విత్తనాలు, ఎరువులపై ఏదైనా అనుమానం వస్తే వెంటనే వ్యవసాయాధికారులకు సమాచారం ఇవ్వాలని రైతులకు చెప్పారు. మండలానికి జీలుగ, జనుము విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ విత్తనాలు వాడి నేల భూసారం పెంచుకోవడం ద్వారా వరి పంటలో అధిక ఆదాయాన్ని పొందవచ్చని తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి సుప్రజ్యోతి, రాజంపేట క్లస్టర్ ఏఈవో శ్రీకాంత్, ఆర్గొండ క్లస్టర్ ఏఈవో శిల్ప, కొండాపూర్ క్లస్టర్ ఏఈవో మౌనిక, తలమడ్ల క్లస్టర్ ఏఈవో మనుష్య, రైతులు పాల్గొన్నారు.

బీబీపేట్ మండలంలో..

బీబీపేట్, మే 29 : విత్తనాల కొనుగోళ్లలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు బుధవారం అవగాహన కల్పించారు. బీబీపేట్ మండలంలోని జనగామ, ఉప్పర్‌పల్లి, కోనాపూర్ తదితర గ్రామాల్లో ఏఈవోలు సాగర్, లత, రాఘవేంద్ర కలిసి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విత్తనాలను కొనుగోలు చేసేటప్పుడు వ్యవసాయ శాఖ నుంచి అనుమతి ఉన్న దుకాణాల్లోనే కొనుగోలు చేయాలని సూచించారు. తప్పనిసరిగా కొనుగోలు చేశాక వాటికి సంబంధించిన రసీదులు తీసుకోవాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు, ఏఈవోలు తదితరులు పాల్గొన్నారు.

నేడు జీలుగు విత్తనాల పంపిణీ

బీబీపేట్, మే 29 : మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయంలో గురువారం ఉదయం 8 గంటల నుంచి జీలుగ విత్తనాలు పంపిణీ చేయనున్నట్లు ఏఈవో రాఘవేంద్ర బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముందుగా బీబీపేట రైతు వేదిక వద్ద పర్మిట్ తెచ్చుకొని, సొసైటీ కార్యాలయం వద్ద బిల్లు తీసుకొని బస్తాలు కొనుగోలు చేసుకోవాలని తెలిపారు. 30 కిలోల జీలుగ రూ.1,116, ఒక బస్తా రెండున్నర ఎకరాలకు సరిపోతుందన్నారు. రైతులు తమ పట్టాపాస్ బుక్, ఆధార్ కార్డు జిరాక్స్‌లు వెంట తీసుకొని రావాలని సూచించారు.

దరఖాస్తు చేసుకోవాలి

కామారెడ్డి, మే 29 : 2025 గణతంత్ర్య దినోత్సవం సందర్భంగా సామాజిక, సేవా, సాహిత్య, క్రీడా రంగాల్లో విశిష్ట సేవలందించిన అభ్యర్థుల నుంచి పద్మ అవార్డుల కోసం ప్రభుత్వానికి సిఫారసు చేయడానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని జిల్లా యువజన క్రీడల అధికారి దామోదర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన అభ్యర్థులు 800 పదాలకు మించకుండా తాము చేసిన కార్యక్రమాల గురించి వివరిస్తూ అవసరమైన డాక్యుమెంట్లు (వర్డ్ అండ్ పీడీఎఫ్)లో నాలుగు జతల హార్డ్ కాపీలతోపాటు ఫార్మాట్ (సాఫ్ట్ కాపీ), నామినేషన్ ఫారాలను జూన్ 1లోగా కలెక్టరేట్‌లోని రెండో అంతస్తులో ఉన్న 223 గదిలోని జిల్లా యువజన క్రీడాధికారి కార్యాలయంలో సమర్పించాలని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు http://www. padmaawards.gov.in వెబ్‌సైట్‌నుకానీ 944029 2793, 9618126053 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

పంచాయతీ రికార్డుల తనిఖీ

రాజంపేట్, మే 29 : రాజంపేటతోపాటు ఎల్లారెడ్డిపల్లి, కొండాపూర్ గ్రామాల్లో డీఎల్పీవో శ్రీనివాస్ బుధవారం పర్యటించారు. డంపింగ్ యార్డులు, వైకుంఠధామాలు, పల్లె ప్రకృతి వనాలు, నర్సరీలను పరిశీలించారు. పంచాయతీ రికార్డులను తనిఖీ చేశారు. కార్యదర్శులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంపీవో రఘురాం, పంచాయతీ కార్యదర్శులు అశోక్, శ్రీజ, వసంత పాల్గొన్నారు.

దొడ్డి కొమరయ్య విగ్రహ ఏర్పాటుకు విరాళం

కామారెడ్డి, మే 29 : కామారెడ్డి మండలం లింగాయిపల్లి గ్రామానికి చెందిన కుర్మ కులస్తులకు దొడ్డి కొమరయ్య విగ్రహం కోసం కామారెడ్డి వైస్ ఎంపీపీ నరేశ్ రూ.20 వేలను బుధవారం విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో కుర్మ కుల సంఘ నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

భిక్కనూర్, మే 29 : భిక్కనూర్ మండల పరిధిలోని 44వ జాతీయ రహదారిపై బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృత్తి చెందినట్లు ఎస్సై సాయికుమార్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. రాజస్థాన్‌కు చెందిన బకారాం(54) దాబాలో వంట మాస్టర్‌గా పనిచేస్తున్నాడని, కాలకృత్యాలు తీర్చుకునేందుకు దాబా నుంచి రోడ్డు దాటుతుండా గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. బకారాం అన్న లక్ష్మణ్ రామ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మృతదేహం లభ్యం

బాన్సువాడ రూరల్, మే 29 : సింగితం అటవీ ప్రాంతంలో అదృశ్యమైన వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు సీఐ మున్నూరు కృష్ణ బుధవారం తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. సింగితం అటవీ ప్రాంతంలో గుర్తుతెలియని వ్యక్తి అస్థిపంజరం ఉందని స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించగా, మృతుడి ప్యాంటులో ఆధార్‌కార్డు లభించిందన్నారు. మహ్మద్‌నగర్ మండలంలోని తుంకిపల్లి గ్రామానికి చెందిన గుమ్మడి రవీందర్(37)గా గుర్తించినట్లు తెలిపారు. మృతుడికి తల్లిదండ్రులు లేరని, ఆరు సంవత్సరాల క్రితం లావణ్య అనే యువతితో వివాహం జరిగిందన్నారు. వీరికి రెండు సంవత్సరాల పాప ఉందని తెలిపారు. భార్యను రవీందర్ సరిగా చూసుకోకపోవడంతో సంవత్సరం క్రితం భార్య అతన్ని వదిలి వెళ్లినట్లు తెలిపారు. ఘటనా స్థలంలో పురుగుల మందు డబ్బా, మద్యంబాటిల్ లభ్యమైందని అన్నారు. జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకొని ఉండొచ్చనే అనుమానం వ్యక్తం చేశారు. బంధువుల నుంచి ఫిర్యాదు స్వీకరించి, అంత్యక్రియల కోసం మృతదేహాన్ని బంధువులకు అప్పగించినట్లు సీఐ వెల్లడించారు.

తహసీల్దార్.. తీరు మార్చుకోవాలి

మండల సర్వసభ్య సమావేశంలో

బీబీపేట్ తహసీల్దార్‌పై ఆగ్రహం వ్యక్తం చేసిన జడ్పీ వైస్ చైర్మన్ ప్రేమ్‌కుమార్

సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ వైస్ చైర్మన్ పరికి ప్రేమ్‌కుమార్

బీబీపేట్, మే 29 : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ బాలమణి అధ్యక్షతన బుధవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయం, పశు పోషణ, నీటిపారుదల, రహదారులు, భవనాలు, వైద్య ఆరోగ్య శాఖ, విద్యుత్, రెవెన్యూ, ఎక్సైజ్, ఇందిరా కాంత్రి పథకం తదితర శాఖలకు సంబంధించిన వివరాలను అధికారులు సభలో చదవి వినిపించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా జడ్పీ వైస్ చైర్మన్ పరికి ప్రేమ్‌కుమార్, విశిష్ట అతిథిగా డీసీఎంఎస్ ఇన్‌చార్జి చైర్మన్ ఇంద్రాసేనారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా జడ్పీ వైస్ చైర్మన్ మాట్లాడుతూ.. బీబీపేట్ తహసీల్దార్ సత్యనారాయణ తీరు మార్చుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. తహసీల్దార్ విధులకు తరుచుగా గైర్హాజరు కావడంతోపాటు రైతు బీమా విషయంలో ఆర్డీవో కార్యాలయంలో క్లియరైనా తహసీల్దార్‌కు ఎన్ని సార్లు చెప్పినా సర్టిఫికెట్ ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ శృతి మాట్లాడుతూ.. తహసీల్దార్ సత్యనారాయణ సరిగ్గా విధులకు రాకపోవడంతో సర్టిఫికెట్ల విషయంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని అసంతృప్తి వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో పాము, కుక్క కాటుకు ఇంజెక్షన్లు ఉన్నాయని మండల వైద్యురాలు భానుప్రియ తెలిపారు. ఎంపీపీ బాలమణి మాట్లాడుతూ.. ఉపాధిహామీ కూలీలకు ప్రభుత్వ పెంచిన డబ్బులు ఇవ్వాలన్నారు. పలు అభివృద్ధి పనులపై సభలో చర్చించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేరల్ తండా ప్రభుత్వ పాఠశాల పరిశీలన

పాఠశాలను పరిశీలిస్తున్న ఎంపీడీవో రాజేశ్వర్

గాంధారి, మే 29: మండలంలోని నేరల్ తండా ప్రభుత్వ పాఠశాలను ఎంపీడీవో రాజేశ్వర్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలో నెలకొన్న సమస్యలు, కల్పించాల్సిన వసతులను తెలుసుకున్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. విద్యార్థులకు తాగునీటి వసతి కల్పించడం, తరగతి గదులకు విద్యుత్ సౌకర్యం తదితర ఏర్పాట్లు సమకూర్చనున్నట్లు ఆయన తెలిపారు. నేరల్ తండా పాఠశాలలో నూతన తరగతి గదుల నిర్మాణం కోసం పాత గదులను కూల్చి వేశారని, దీంతో విద్యార్థులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఉపాధ్యాయులు.. ఎంపీడీవోకు తెలిపారు. ఆయనవెంట ఎంపీవో రాజ్‌కిరణ్‌రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

మత్తు పదార్థాలు విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

రామారెడ్డి, మే 29: కృత్రిమ కల్లు తయారీకి వినియోగించే మత్తు పదార్థాలను విక్రయిస్తున్న వ్యక్తిని మంగళవారం అరెస్టు చేసిన ఘటన మండల కేంద్రంలో చోటుచేసుకున్నది. ఎక్సైజ్ పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గాంధారికి చెందిన ఓ వ్యక్తి వద్ద కృత్రియ కల్లు తయారీ కోసం ఉపయోగించే క్లోరోఫామ్, డైజోఫామ్, అల్ఫాజోలం స్వాధీనం చేసుకున్నారు. అతడిని విచారించగా.. రామారెడ్డికి చెందిన ప్రైవేటు పాఠశాల నిర్వాహకుడు ఆకుల భైరాగౌడ్ తనకు విక్రయించినట్లు తెలిపాడు. ఇందుకు సంబంధించిన సాక్ష్యాలు సామాజిక మాధ్యమాల్లో కూడా ఉండడంతో భైరాగౌడ్‌ను మంగళవారం రాత్రి అరెస్టు చేశారు. అతడితోపాటు మరో వ్యక్తిని కూడా అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. బాధ్యులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ ఎస్సై విక్రమ్ తెలిపారు.

రామారెడ్డి ఏవో బదిలీ

రామారెడ్డి, మే 29: స్థానిక మండల వ్యవసాయాధికారిగా పనిచేస్తున్న సామ హరీశ్‌కుమార్ బదిలీ అయ్యారు. ఆయనను ఎల్లారెడ్డికి బదిలీ చేస్తూ అధికారులు ఉత్తర్వులు జారీచేశారు. సదాశివనగర్ మండల వ్యవసాయాధికారిగా పనిచేస్తున్న ప్రజాపతికి రామారెడ్డి మండల ఇన్‌చార్జి బాధ్యతలను అప్పగించారు.

ప్రభుత్వ దవాఖానలో ఉద్యోగాలు ఇప్పిస్తామని

కాంగ్రెస్ నేతల డబ్బులు వసూలు

- నిన్నటి వరకు ఒక లెక్క.. ఇప్పటి నుంచి ఒక లెక్క అంటూ సిబ్బందికి బెదిరింపులు
- కాంగ్రెస్ నాయకుల తీరుపై బీఆర్ఎస్, బీజేపీ నాయకుల ఆగ్రహం

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్, బీజేపీ నాయకులు

ఎల్లారెడ్డి రూరల్, మే 29: అధికారాన్ని అడ్డంపెట్టుకొని కాంగ్రెస్ నాయకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. ఎల్లారెడ్డిలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్థానిక నాయకులతో కలిసి బీజేపీ మండల అధ్యక్షుడు పెద్దెడ్ల నర్సింహులు మాట్లాడారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సాయిబాబా, సొసైటీ డైరెక్టర్ నాగం గోపీకృష్ణ కలిసి 'ప్రభుత్వం మాదే.. మేం చెప్పినట్లు వినాలె..' అంటూ దవాఖాన సిబ్బందిపై జులుం ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ దవాఖానలో ఉద్యోగాలు ఇప్పిస్తామని డబ్బులు వసూలు చేస్తున్నారని అన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న సమయంలో దవాఖాన వైద్యులు, సిబ్బందితో కాంగ్రెస్ నేతలు సమావేశం నిర్వహించారని తెలిపారు. దవాఖానలోని మగ సిబ్బందిని రాత్రి వేళ విధులకు రావొద్దని చెప్పి అసాంఘిక కార్యకలాపాలకు తెర లేపారని ఆరోపించారు. నిన్నటి వరకు ఒక లెక్క.. ఇప్పటి నుంచి ఒక లెక్క అంటూ సిబ్బందికి బెదిరింపులకు పాల్పడుతున్నారని, సిబ్బందిని బెదిరించి తమ సొంత పనులు చేయించుకుంటున్నారని మండిపడ్డారు. దవాఖానలో విధులు నిర్వహించడం భారంగా మారిందని సిబ్బంది తమకు చెప్పుకొని బాధపడుతున్నారని అన్నారు. ప్రతి విషయానికి సంబంధించి తన వద్ద సాక్ష్యాలు ఉన్నాయని తెలిపారు. కాంగ్రెస్ నాయకుల ఆగడాలను అరికట్టి, సిబ్బంది విధులు సక్రమంగా నిర్వహించుకునేలా అధికారులు చూడాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో బీజేపీ నాయకుడు సతీశ్, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు ఆదిమూలం సతీశ్, నాయకులు శ్రావణ్‌కుమార్, అరవింద్‌గౌడ్ పాల్గొన్నారు.

ధాన్యాన్ని సేకరించి మిల్లులకు తరలించాలి

రైస్‌మిల్లులో తనిఖీలు నిర్వహిస్తున్న అధికారులు

భిక్కనూరు, మే 29 : కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని సేకరించి వెంటనే మిల్లులకు తరలించాలని, మిల్లర్లు కూడా త్వరగా అన్‌లోడ్ చేసుకోవాలని పౌరసరఫరాల ఇన్‌చార్జి జిల్లా మేనేజర్ నిత్యానందం కేంద్రం నిర్వాహకులు, మిల్లర్లను ఆదేశించారు. మండలంలోని కాచాపూర్ కొనుగోలు కేంద్రంతోపాటు మండలలోని పలు రైస్ మిల్లులను డిప్యూటీ తహసీల్దార్లతో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత మార్చి 26న 350 కేంద్రాల ద్వారా కొనుగోలు ప్రక్రియ ప్రారంభించగా 327 కేంద్రాల్లో పూర్తయ్యిందని తెలిపారు. ఇంకా 27 కేంద్రాల్లో మాత్రమే ధాన్యం మిగిలి ఉన్నాదన్నారు. అదనపు కలెక్టర్ చంద్రమోహన్ ప్రతి రోజూ మిల్లర్ల ట్రాన్స్‌పోర్టు కాంట్రాక్టర్లు, కేంద్రాల నిర్వాహకులతో సమీక్షిస్తూ త్వరితగతిన ధాన్యం సేకరణ పూర్తయ్యేలా క్షేత్ర స్థాయిలో పర్యటిస్తు మానిటరింగ్ చేస్తున్నారని అన్నారు. సేకరించిన ధాన్యానికి రూ.623 కోట్లు రైతుల ఖాతాలో డబ్బులు జమ చేశామన్నారు.

ఉమ్మడి జిల్లా విద్యుత్ శాఖ అధికారులను నిజామాబాద్ జిల్లాకేంద్రంలోని విద్యుత్ భవన్‌లో బుధవారం సన్మానించారు. ఉత్తమ సేవలు అందిస్తున్న వారికి సన్మానించినట్లు ఆ శాఖ అధికారులు తెలిపారు.
– ఖలీల్‌వాడి, మే 29

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

WANTED
★ అర్జెంట్‌గా హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ & ITI మెకానిక్స్ కావలెను. మంచి జీతం, వసతి సౌకర్యం కలదు. సంప్ర: 9392663777, 9246663777, 9290003999.
NT-339514-All

శుభవార్త
★ నిరుద్యోగ యువతి, యువకులకు జీవితంలో ఆర్థికంగా స్థిరపడే గొప్ప వ్యాపార అవకాశం కలదు. ఆసక్తి గల వారు వెంటనే సంప్రదించండి: సెల్: 9059962194.
NTK-311380

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే,
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
"పేరు మార్పిడి" ప్రకటన
4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
GST వర్తించును
సెల్: 91827 77590

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

వైద్యులు, సిబ్బంది రోగులకు అందుబాటులో ఉండాలి

మద్నూర్ దవాఖానలో వివరాలు తెలుసుకుంటున్న డీసీహెచ్ఎస్ విజయలక్ష్మి

డీసీహెచ్ఎస్ విజయలక్ష్మి

మద్నూర్, మే 29: వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉంటూ రోగులకు సేవలను అందించాలని డీసీహెచ్ఎస్ విజయలక్ష్మి అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానను ఆమె బుధవారం తనిఖీ చేశారు. ఈనెల 26వ తేదీన 'వైద్యులు ఫుల్.. సేవలు నిల్' అనే శీర్షికతో నమస్తే తెలంగాణలో ప్రచురితమైన కథనానికి ఆమె స్పందించారు. దవాఖానకు చేరుకొని రోగులకు అందుతున్న సేవలను తెలుసుకున్నారు. రికార్డులను తనిఖీ చేశారు. ప్రతి వార్డునూ కలియతిరుగుతూ రోగులతో మాట్లాడారు. ఓపీ పెంచే విధంగా చూడాలని వైద్య సిబ్బందికి సూచించారు. దవాఖానలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని రోగులు, ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో దవాఖాన సూపరింటెండెంట్ ఆనంద్ జాదవ్, వైద్యులు నివర్తి, సునీల్, బిరాదర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ దవాఖానల్లో సుఖ ప్రసవాల సంఖ్యను పెంచాలి..

బిచ్కుంద, మే 29: ప్రభుత్వ దవాఖానల్లో సుఖ ప్రసవాల సంఖ్యను పెంచాలని డీసీహెచ్ఎస్ విజయలక్ష్మి అన్నారు. బిచ్కుందలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను ఆమె బుధవారం తనిఖీ చేశారు. దవాఖానలోని అన్ని వార్డులనూ తిరిగి రోగులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. హెల్త్ సెంటర్‌లోని రికార్డులను తనిఖీ చేశారు. సిబ్బందితో మాట్లాడుతూ.. సుఖ ప్రసవాలపై గ్రామాల్లో అవగాహన కల్పించాలని సూచించారు. రక్తహీనతతో బాధపడే గర్భిణులకు ప్రత్యేక వైద్య సేవలను అందించాలన్నారు. పై అధికారులకు నివేదికలను పంపించి బిచ్కుంద దవాఖానలో త్వరలో రేడియాలజీ సెంటర్ ఏర్పాటయ్యేలా చూస్తామని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ భరత్, ఫార్మాసిస్ట్ లక్ష్మణ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బిచ్కుందలో రోగితో మాట్లాడుతున్న డీసీహెచ్ఎస్

ఐకేపీ కార్యాలయంలో ఆడిట్

ఆడిట్ నిర్వహిస్తున్న అధికారులు

గాంధారి, మే 29: మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో బుధవారం 2023 -2024 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆడిట్‌ను నిర్వహించినట్లు ఏపీఎం గంగారాజు తెలిపారు. మండలంలోని 50 గ్రామ సంఘాలతోపాటు మండల సమాఖ్య కార్యాలయానికి సంబంధించిన రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ఐకేపీ సీసీలు, వీవోఏలు, గ్రామ సంఘాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మాపూర్‌లో కుస్తీ పోటీలు

ఎల్లారెడ్డి, మే 29: మండలంలో లక్ష్మాపూర్ గ్రామంలో బుధవారం నిర్వహించిన కుస్తీ పోటీలు అలరించాయి. జిల్లాతోపాటు దెగ్లూర్, నాందేడ్ తదితర ప్రాంతాల నుంచి వచ్చిన మల్లయోధులు పాల్గొన